ప్రజాశక్తి
మంగళవారం 29 ఆగస్టు 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పడిపోతున్న భూగర్భ జలాలు

పల్నాడులో భారీగా తగ్గిన వర్షపాతం - సాగర్‌లో నాడు కళకళ-నేడు వెలవెల

మిర్చిపైరుకు మందు పిచికారీ చేసేందుకు చిలకలూరిపేట ప్రాంతంలో రైతుల తిప్పలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు జిల్లాలో ఈ ఏడాది భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. గత నాలుగేళ్లలో వర్షాలు ఆశాజనకంగా ఉండటం, కృష్ణానదికి ఏటా వరద రావడం రావడంతో నీటి ఎద్దడి రాలేదు. భూగర్భ జలాలు ఆశాజనకంగా కొనసాగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు కనీస వర్షపాతం నమోదు కాకపోవడం, వరదలు రాకపోవడంతో భూగర్భ జలాల మట్టం గణనీయంగా తగ్గిపోతోంది. ప్రధానంగా వినుకొండ, నర్సరావుపేట, చిలకలూరిపేట, గురజాల, మాచర్ల, సత్తెనపల్లి నియోజకవర్గాలకు ఈ సమస్య ఎక్కువగా ఉంది.

గత నెల రోజుల కాలంలో నిర్ణీత లక్ష్యంలో 20 శాతం కూడా వర్షం కురవని మండలాలు 10కి పైగా ఉన్నాయి. గత మూడునెలల కాలంలోఇదే పరిస్థితి నెలకొంది. పల్నాడు జిల్లాలో 28 మండలాలు ఉండగా 11 మండలాల్లో గత మూడునెలల్లో 25 మిల్లీ మీటర్ల కన్నా తక్కువ వర్షం కురిసిన మండలాల్లో వెల్దుర్తి, కారంపూడి, అమరావతి, నకరికల్లు, నూజెండ్ల, శావల్యాపురం, గురజాల, పిడుగురాళ్ల, మాచర్ల, బొల్లాపల్లి, రెంటచింతల ఉన్నాయి. నాలుగేళ్లుగా జులై, ఆగస్టులో వరదలు రావడం, ఎక్కువ రోజులు సాగర్ కాల్వలకు నీరు విడుదల కావడం వల్ల కొంతమేరకు సాగు నీటి సమస్య రాలేదు. ఈ ఏడాది కాల్వలకు నీరు రాకపోవడం, వర్షాలు కురవకపోవడం, బోర్లు ద్వారా సాగు కోసం భూగర్భ జలాలు కూడా తగ్గిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జూన్‌లో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్లు, జులైలో 131 మిల్లీ మీటర్లకు గాను 106.9 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైంది. ఆగస్టులో 139.8 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కావాల్సి

2లో

గుంటూరు సభలో అమరవీరు చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న వామపక్షాల నాయకులు

విద్యుత్ ఛార్జీలపై మరో ఉద్యమం

- అమరవీరుల సంస్మరణ సభల్లో నాయకుల పిలుపు
- భారాలేస్తున్న వైసిపి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురవ్వక తప్పదని హెచ్చరిక

ప్రజాశక్తి-గుంటూరు , సత్తెనపల్లి

పెరిగిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య పిలుపునిచ్చారు. విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభలు గుంటూరు బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని పుతుంభాక భవన్‌లో సోమవారం నిర్వహించారు. గుంటూరులో సభకు సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షత వహించగా సత్తెనపల్లిలో సభకు సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. తొలుత అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. గుంటూరు సభలో రామారావు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచినదని, వామపక్షాల ఆధ్వర్యంలో దీర్ఘకాలం ఉద్యమాలు జరిగాయని, చలో అసెంబ్లీకి పిలుపునివ్వగా ర్యాలీపై రాష్ట్ర ప్రభుత్వం కాల్పులు జరిపి సత్తెనపల్లి రామకృష్ణ,

2లో

సత్తెనపల్లి సభలో మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య

నేడు ఎఎన్‌యు స్నాతకోత్సవం

- ఛాన్సలర్ హోదాలో హాజరుకానున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- పాలగుమ్మి సాయినాథ్‌కు గౌరవ డాక్టరేట్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ 39వ, 40వ వార్షిక స్నాతకోత్సవం సందర్భంగా వర్సిటీకి ఛాన్సలర్ అయిన రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మంగళవారం రానున్నారని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తెలిపారు. స్నాతకోత్సవ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలతో వీసీ సోమవారం సమావేశమై ట్రయల్ నిర్వహించారు. స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టాలు, బంగారు పతకాలను ఛాన్సలర్ అందజేయనున్నారని తెలిపారు. మంగళవారం నిర్వహించే స్నాతకోత్సవంలో 'నాక్' డైరెక్టర్ ప్రొఫెసర్ గణేశన్ కన్నాభిరాన్ ముఖ్య అతిథిగా పాల్గొంటాన్నారు. జర్నలిజం, సాహిత్యం,

2లో

ట్రయల్‌గా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ పి.రాజశేఖర్

దేహదారుఢ్య పరీక్షలు నేటి నుండి యథాతథం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఎస్ఐ పోస్టులకు నియమాక ప్రక్రియలో భాగంగా రేంజ్ పరిధిలో నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలను వర్షం కారణంగా సోమవారం నిర్వహించలేదు. ఈనెల 28న హాజరు కావాల్సిన అభ్యర్థులు వచ్చేనెల 19న గుంటూరు పోలీసు పేరేడ్ గ్రౌండ్స్‌కు హాజరుకావాలని ఐ.జి.పాల్‌రాజ్ తెలిపారు. మంగళవారం నుంచి జరగాల్సిన పరీక్షలు యథాతథంగా నిర్వహిస్తామన్నారు.

గుంటూరు ఛానల్ కోసం 17న సదస్సు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మాట్లాడుతున్న రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

అఖిలపక్ష గుంటూరు ఛానల్ సాధన సమితి ఆధ్వర్యంలో వచ్చేనెల 17న మండల కేంద్రమైన పెదనందిపాడులో సదస్సును నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ మేరకు స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశానికి సాధన సమితి కన్వీనర్ ఎన్.ఆచార్యులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పొడిగింపు కేవలం రైతుల సమస్య మాత్రమే కాదని వ్యవసాయం మీద ఆధారపడిన రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు సమస్య కూడా అని తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక గ్రామాలకు తాగునీరు,

2లో

పీడిత వర్గాలకు ఆశాజ్యోతి గద్దర్

సంస్మరణ సభలో పాటలతో ఉర్రూతలూగించిన గాయకులు
హాజరైన్న తిరుమా వళవన్, ఆర్.నారాయణమూర్తి, విమలక్క

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన్ మందిర్‌లో ప్రజాగాయకుడు గద్దర్ సంస్మరణ సభ సోమవారం రాత్రి జరిగింది. పలువురు గాయకులు తమ పాటలతో సభికులను ఉర్రూతలూగించారు. ప్రముఖ గాయకులు విమలక్క, పి.వి.రమణ, పల్లె నరసింహ, నూకతోటి శరత్, రాజేష్, కత్తి లెనినా తదితరులు గద్దర్ రాసినపాటలతోపాటు పలు విప్లవగీతాలతో సభికులను ఆకట్టుకున్నారు. గద్దర్ సంస్మరణసభ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగినసభలకు ప్రముఖ న్యాయవాది వై.కె.అధ్యక్షత వహించారు. సభలో ప్రముఖ సినీనటుడు ఆర్.నారాయణమూర్తి ప్రసంగిస్తూ గద్దర్ నిజమైన అంబేద్కరిస్టు అన్నారు. బుర్రకథ పితామహుడు నాజర్ స్ఫూర్తితో గద్దర్ ప్రజాగాయకుడుగా ఎదిగారన్నారు. పీడిత వర్గాల కోసం తాను నమ్మిన సిద్ధాంతాలకు రాజీపడకుండా జీవన ప్రయాణం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీలన్నీ ఏకం కావాలని ఆకాక్షించారన్నారు. ఈ సభలో విసికెపార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ తిరుమా వళవన్ మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాలకు ప్రభావితుడై దళితులు, గిరిజనుల, పీడిత వర్గాల కోసం గద్దర్ పనిచేశారని అన్నారు. మాజీమంత్రులు నక్కాఆనంద్‌బాబు, డొక్కా మాణిక్య వరప్రసాద్, మేయర్ కావటి మనోహర్ నాయుడు, మాజీ ఎంపి యలమంచిలి శివాజీ,గోళ్ల అరుణ్‌కుమార్ తదితరులు ప్రజా గాయకుడుగా గద్దర్ చేసిన సేవలను కొనియాడారు. కళాకారుడిగా ఆయన ఎంతో మందికి స్ఫూర్తిదాయకుడుగా నిలిచారని చెప్పారు. ఈ సందర్భంగా గద్దర్‌చిత్రపటంకు పూలమాలలు వేసినివాళి అర్పించారు. నిర్వహణకమిటీ సభ్యులు ఎస్.బ్రహ్మయ్య, విద్యాసాగర్, ప్రకాష్, జూపూడి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ప్రభుదాస్, తాటికొండ నరసింహారావు, నీలాంబరం, బాబూరావు పాల్గొన్నారు.

గిడుగు సత్కారానికి కవి కరీముల్లా

ప్రజాశక్తి - వినుకొండ : పట్టణానికి చెందిన ప్రసిద్ధ కవి కరీముల్లాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ద్వారా గిడుగు సత్కారం అందుకునేందుకు తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు ఆహ్వానించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించే కార్యక్రమంలో సత్కారాన్ని కరీముల్లా అందుకోనున్నారు. ఈ సందర్భంగా పలువురు కవులు, కళాకారులు కరీముల్లాను అభినందించారు. కరీముల్లా ఇప్పటివరకూ 26 పుస్తకాలు రాయగా ఆయన సాహిత్యంపై యూనివర్సిటీలు పరిశోధనలు చేస్తున్నాయి. ఎంఎ తెలుగు పాఠ్యాంశాల్లో ఆయన పుస్తకాలు, కవితలు ఉన్నాయి. ఆంగ్లం, కన్నడ, ఒరియా, హిందీ, ఉర్దూ తదితర భాషల్లో కరీముల్లా పుస్తకాలు, కవిత్వం అనువాదమై దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చిపెట్టాయి.

నేడు ఎఎన్‌యు స్నాతకోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనికేషన్ రంగాల్లో విశేష అనుభవం గడించి, 2007లో రామన్ మెగసెసే పురస్కారాన్ని గెలుచుకున్న తొలి భారతీయుడు పాలగుమ్మి సాయినాథ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తామని, గౌరవ అతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, దూర విద్యాకేంద్ర సంచాలకులు బి.నాగరాజు, ప్రొఫెసర్ కె.మధుబాబు, ప్రిన్సిపాళ్లు కె.గంగాధర్, సిహెచ్.స్వరూప రాణి, పి.సిద్ధయ్య, జాన్సన్, ఇ.శ్రీనివాసరెడ్డి, వర్సిటీ ఇంజినీర్ కుమార్‌రాజా, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోవాలి

- **జగనన్నకు చెబుదాంలో ప్రజా సంఘాల ఫిర్యాదు**
- **ఫిర్యాదుదార్లకు ఒత్తిళ్లు వస్తున్నాయని, రక్షణ కల్పించాలని వినతి**

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వినుకొండ నియోజకవర్గంలో 175 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మూల్పురి అగ్రిటెక్ సంస్థ, వీరికి సహకరిoచిన రెవెన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం'లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లోకాయుక్తలో సురభి వెంకటేశ్వర్లు, హైకోర్టులో ప్రజావ్యాజ్యం వేసిన కిర్తిపాటి వెంకటేశ్వర్లుకూ ఒత్తిళ్లు మొదలవుతున్నాయని, వారికి, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఆ భూములపై మూణ్ణెల్లులోగా విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలనే తీర్పును అమలు చేయాలన్నారు. నూజెండ్ల మండలం తలార్లపల్లి పంచాయతీ దాట్లవారిపాలెంలో ఆర్‌ఎంపి వైద్యుడు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి 646/4 సర్వే నంబర్ 123 ఎకరాలు ఆక్రమించారని, ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నా ఫలితం లేదని చెప్పారు. కార్యక్రమంలో భూ పోరాట కమిటీ కన్వీనర్ కోట నాయక్, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు వై.వెంకటేశ్వరరావు, డాక్టర్ జి.జాన్‌పాల్, ఎన్.శ్రీనివాసరావు, రెడ్ బాషా, మస్తాన్‌వలి, ఓర్సు కృష్ణ, జి.బాల, ఆర్.ప్రసన్నకుమార్, పి.విజయ్, పి.రాజా, పి.అంకారావు, ఎన్.రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలపై మరో ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిని కాల్చి చంపిందని గుర్తు చేశారు. వేలాది మందికి గాయాలయ్యాయని, నాటి ప్రభుత్వం చనిపోయిన అమరవీరులకు అసెంబ్లీలో కనీసం సంతాపం కూడా తెలియజేయ లేదన్నారు. ఈ ఉద్యమ ప్రభావంతోనే నాటి ప్రభుత్వం ఓడిపోయిందన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోతే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికీ అదేగతి పడుతుందని హెచ్చరించారు. సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణల చట్టంలో భాగంగానే రాష్ట్రంలో వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగింపును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్తును కూడా రద్దు చేసే ప్రమాదం ఉందన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గనిరాజు మాట్లాడుతూ సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు, కస్టమర్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపిందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై భారాలు మోపుతున్నా విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, నాయకులు ఎం.ఎ.చిష్టి, బి.శ్రీనివాసరావు, కె.సుధీర్, ఆది నికల్సన్, ఎం.కిరణ్, బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

సత్తెనపల్లి సభలో చలమయ్య మాట్లాడుతూ అప్పట్లో చంద్రబాబు సిఎంగా విద్యుత్ సంస్కరణలో పేరుతో విద్యుత్తు ప్రైవేటీకరించి చార్జీలను అడ్డగోలుగా పెంచారని, దీనికి వ్యతిరేకంగా వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు నిర్వహించిన విద్యుత్ ఉద్యమం మహోద్యమంగా జరిగిందని అన్నారు. ఆ ఉద్యమ ప్రభావంతో మళ్లీ విద్యుత్ ఛార్జీలను పెంచటానికి ఏ ప్రభుత్వమూ సాహసించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, సామాజిక తరగతుల వారికి ఉచిత విద్యుత్తు అమలు చేయాల్సి వచ్చిందని అన్నారు. కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేంద్రంలోని బిజెపి ఆడించినట్లు ఆడుతూ ఇప్పటికి ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచారన్నారు. వైసిపి ప్రభుత్వమూ జనాగ్రహానికి గురవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజానీకమంతా మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు జి.ఉమశ్రీ, షేక్ సైదులు, రాజకుమార్, పి.ప్రభాకర్, వీరబ్రహ్మం, కె.శివదుర్గారావు, ఎం.జగన్నాథరావు, బి.భాస్కర్ పాల్గొన్నారు.

పడిపోతున్న భూగర్భ జలాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా ఇప్పటి వరకు 48.5 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది.

పలు మండలాల్లో 400 నుంచి 500 అడుగల లోతులో నీటి మట్టం ఉందని కొన్ని ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని అధికారులు తెలిపారు. ఒక వైపు వర్షాభావం, మరోవైపు గతంలో ఎన్నడూ లేని విధంగా వేడిగాలులు తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల గత ఎనిమిది నెలల కాలంలో నీటి మట్టాలు తగ్గిపోయే పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో సాగు నీటి చెరువుల్లో కూడా నీటి మట్టాలు బాగా తగ్గాయి. దీంతో మిర్చిరైతులు నారు నాటేందుకు కూడా నీటిని కొనుగోలు చేసుకుంటున్నారని చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే వేసవి నాటికి తాగునీటికి కూడా ఇబ్బందులు వచ్చే అవకాశాలు లేకపోలేదు.

నాగార్జున సాగర్ పరిధిలో కాల్వల్లో నీటిమట్టాలు బాగా తగ్గిపోయి బురదగా మారడం వల్ల వేసిన పైర్లను కాపాడుకునేందుకు రైతులు నీటిని కొనుగోలుకు ప్రయత్నిస్తున్నారు. సమీపంలోని తాగునీటి చెరువుల ద్వారా నీటిని ట్యాంకర్లలో తెప్పించుకుంటున్నారు. ఇప్పటికే పత్తి సాగు చేసిన ప్రాంతాల్లో గతనెల రోజులుగా సరైన వర్షాల్లేక పొలం బెట్టకొస్తున్నాయి. ప్రధానంగా సత్తెనపల్లి, ముప్పాళ్ల, రాజుపాలెం, దాచేపల్లి,

యడ్లపాడు, చిలకలూరిపేట తదితర ప్రాంతాల్లో పంటలకు తక్షణం నీటి అవసరం ఉంది.

గతేడాది ఆగస్టు 28 నాటికి సాగర్ జలాశయం నిండు కుండను తలపించింది. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా గతేడాది ఇదేరోజుకు 309.95 టిఎంసీలతో జలకళను సంతరించుకుంది. ప్రస్తుతం 153.32 టిఎంసీలతో సగానికంటే తక్కువ నిల్వతో వెలవెలబోతోంది. ఎగువ నుంచి సాగర్‌కు 2,289 క్యూసెక్కులు మాత్రమే వస్తుండగా అదే స్థాయిలో కాల్వలకు విడుదల చేస్తున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

రూరల్ సిఐగా భాద్యతలు చేపట్టిన ప్రేమయ్య

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి రూరల్ సిఐగా పి.ప్రేమయ్య సోమవారం భాద్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పనిచేసిన చిట్టెం కోటేశ్వరరావు విఆర్‌కు వెళ్లారు. నూతన సిఐను సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎపిఆర్‌డిసిలోకి కొండచిలువ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురి సౌత్‌లోని ఎపిఆర్‌డి కాలేజీలో ఆదివారం అర్ధరాత్రి కొండచిలువ ప్రవేశించింది. కొందరు కాలేజీ విద్యార్థులు, సిబ్బంది చూశారు. ఒక వైపు వర్షం, మరోవైపు విద్యుత్ సరఫరా నిలిచిపో వడంతో భయపడిన వారంతా వెంటనే నేచర్ బయోట్కవర్సిటీ కన్సర్వేషన్ సొసైటి సెక్రెటరీ యు.మధుకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వారు హుటాహుటిన అక్కడికొచ్చి కొండచిలువను సురక్షితంగా పట్టుకు న్నారు. కొండచిలువ వయస్సు సుమారు 20 నెలలు ఉంటుందని, మధు తెలిపారు. నాగార్జున సాగర్ పరిసర ప్రాంతాల్లో మానవ ఆవసాల్లోకి పాములు ప్రవేశించినా, లేదా పాము కాటుకు ఎవరైనా గురైనా వెంటనే 9491472568, 7382128558 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

గుంటూరు ఛానల్ కోసం 17న సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

వాడుకోవడానికి నీరు పెద్ద సమస్యగా మారిందని, గుంటూరు ఛానల్ విస్తరణతో ఆ సమస్య తీరుతుందని చెప్పారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం నుండి ఈ ప్రాంతంలో గుంటూరు ఛానల్ పొడిగింపు కోసం పోరాటం జరుగుతోందని, ప్రభుత్వం వెంటనే భూసేకరణకు నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

26, 27, 28 తేదీల్లో రాజ్ భవన్‌ల ఎదుట ధర్నా

అనంతరం కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ ఢిల్లీలో ఈనెల 24న జరిగిన కార్మిక, కర్షక ఐక్య సదస్సు తీర్మానాలను వివరించారు. ధరల పెరుగుదలను నియంత్రించాలని, ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని, రైతులకు విత్తనాలు, ఎరువులు, విద్యుత్ సబ్సిడీని ఇవ్వాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధరల చట్టం తేవాలని, పంటను ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల దగ్గర నుంచి కొనాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు. నవంబర్ 26, 27, 28వ తేదీల్లో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రాజ్ భవన్‌ల ఎదుట రాత్రి, పగలు ధర్నా చేయాలని, లకింపూర్‌కేరి ఘటనలో రైతుల మరణానికి కారకులైన హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించేందుకు పోరాటం చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. సమావేశాల్లో అఖిలపక్ష గుంటూరు ఛానల్ సాధన సమితి కో-కన్వీనర్లు ఎన్.బాలకృష్ణ, కె.హరిబాబు, బి.శంకరయ్య, పి.వేణు, కె.వెంకటశివరావు, సాధన సమితి సభ్యులు డి.రమేష్‌బాబు, ఎం.వెంకటేశ్వర్లు, జె.రామారావు, కె.శివనాగేశ్వరరావు, సిహెచ్.యానాదులు, ఆర్.వినోద్, ఎం.రమణ, కె.శేషయ్య పాల్గొన్నారు.

కాలువ భూమిలో శ్మశానం ఏర్పాటుకు యత్నం

- పెద్ద కంచర్ల చెరువు కాలువ భూమి వద్ద వివాదం
- తాతలనాటి భూమిని ఆక్రమిస్తున్నారు
- బాధిత దళిత కుటుంబం ఆవేదన

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని పెద్దకంచెర్ల చెరువు కాలువ పోరంబోకు భూమిలో శ్మశానం కేటాయింపుకు జరిగే ప్రయత్నంలో బాధితులకు, కాలనీవాసులకు మధ్య వివాదం చోటుచేసుకుంది. పెద్దకంచెర్ల గ్రామం చెరువు అలుగు కాలవ పోరంబోకు భూమి స్మశానానికి కేటాయించాలని ఆ గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసుల వినతి మేరకు భూమిని కేటాయించేందుకు రెవెన్యూ అధికారులు స్పందించారు. చెరువు కాలువ పోరంబోకు భూమిలో గత రెండు రోజుల క్రితం తహశీల్దార్ పేరుతో హెచ్చరిక ఫ్లెక్సీలు వేశారు. రాజకీయ అండతో కాలనీవాసులు కాలువ పోరంబోకు భూమిలో ట్రాక్టర్లతో మట్టి తోలి చదును చేస్తుండగా బాధితులకు కాలనీవాసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ హనుమంతరావు మాట్లాడుతూ తన పట్టా భూమిలో 26 సెంట్లు భూమిని ఆక్రమించుకొని చదును చేస్తున్నారని ఆరోపించారు. చెరువు కాలువ పోరంబోకు భూమిలో స్మశానం ఏర్పాటు విరుద్ధమని, తన పట్టా భూమి ఆక్రమిస్తున్నట్లు వినుకొండ తహశీల్దార్ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఎస్సీ కాలనీకి చెందిన అమత పూడి వెంకట్రావు మాట్లాడుతూ తన తాతల కాలం నాటి భూమిని ఆక్రమించుకుంటున్నారని ఆవేదన చేశారు. ముత్తాత అమత పొడి యలమందకు 1948 లో పట్టాలు ఇచ్చారని వివరించాడు. సర్వేనెంబర్ 625/3లో 1.26 ఎకరాలు, 643లో 30 సెంట్లు, 654/2లో 48 సెంట్లు భూమిని మా ముత్తాతకు కేటాయిస్తూ డీకే పట్టా, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చినట్లు తెలిపారు. నాటి నుంచి ఆయన కుటుంబ సభ్యులు వారసత్వంగా ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని కుటుంబ సభ్యులు వెంకట్రావు తో పాటు దయమ్మ, చిన్న పింగయ్య, నాగరాజు, ఏసుదాసు తదితర కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అనేక ప్రభుత్వ భూములు అక్రమంలో ఉన్నాయని వాటిని కాపాడలేని రెవెన్యూ అధికారులు సుమారు అయిదు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నా మా భూమిని స్మశానం పేరిట లాక్కోవడం దారుణమని ఆ దళిత కుటుంబం ఆవేదనతో రోదిస్తుంది. ప్రభుత్వం తమను ఆదుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు.

చెరువు కాలువ భూమిలో స్మశానం కేటాయించడం ఏమిటని మాజీ సర్పంచ్ హనుమంతరావు తో పాటు మరికొందరు ప్రశ్నిస్తున్నారు. కాలువ భూమిని సర్వే చేసేందుకు పెనుకొండ మండల సర్వే బృందం సంఘటన ప్రాంతానికి చేరుకొని ఇరు వర్గాల మధ్య జరుగుతున్న వాగ్వివాదంతో సర్వే నిలిపివేసి తిరి ముఖం పట్టారు. స్మశానం పేరుతో తమ కుటుంబాలకు అన్యాయం చేయవద్దని బాధితులు కోరుతున్నారు.

రెండు లారీలు ఢీ- డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి-తాడికొండ

రెండు లారీలు ఎదురుదురుగా ఢీ కొని డ్రైవర్కు గాయలైన ఘటన సోమవారం తాడికొండ అడ్డ రోడ్డు వద్ద జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అమ రావతి నుండి ఇసుక లోడుతో గుంటూరు వెళుతున్న లారీని ఫిరంగి పురం నుండి నీరుకొండ వెళ్తున్న బెంజి లారీ ఎదురుగా ఢీ కొట్టింది ఈ ఘటనలో ఇసుక లారీ డ్రైవర్ కలవకొలను సాంబశివరావు తలకు తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో సాంబశివరావును జి జి హెచ్ కు తరలించారు ప్రమా దానికి కారకుడైన డ్రైవర్ రాజేష్ ను పోలీసులు అదుపు లోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సమాచారం.

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డి) అంతర్జాతీయ శిక్షణా తరగతులను సోమవారం ప్రారంభించారు. కెఎల్ యు, ఎపిఎస్ఎస్‌డి సం యుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులకు మలేషియా కన్సార్టియం ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సహకారం అం దిస్తున్నట్లు కెఎల్ వర్శిటీ స్కిల్ డెవలప్ మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ తెలిపారు.

మహిళల వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి - చేబ్రోలు: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మహిళల వాలీబాల్ పోటీలను వేజండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించారు. గ్రామ పెద్దల సహకారంతో పోటీలు నిర్వహించినట్లు పిఇటి టి. వెంకోశ్వర రావు తెలిపారు. ఈ పోటీలలో టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్, డిగ్రీ బాలికలు పాల్గొన్నారు. వేజండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఫస్ట్ ప్రైజ్ రూ. 10,000 నగదు, జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల నూతక్కికి సెకండ్ ప్రైజ్ రూ.6000,(టోఫీ,ఉమన్స్ కళాశాల, గుంటూరుకు థర్డ్ ప్రైజ్ రూ. 4000, నగదుతో పాటు ట్రోపీలను విజేతలకు అందజేశారు

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 33,495
మిర్చి ఎగుమతి	: 31,966
మిర్చి నిల్వ	: 10,824

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,500 - 23,000
నెం.5	14,000 - 21,000
273	10,500 - 20,500
341	23,000 - 23,000
సూపర్ 10	22,000 - 22,000
	నాన్ ఎసి
తేజ	9,500 - 24,500
బడిగి	12,000 - 26,000
దేవనూరు డీలక్స్	12,000 - 20,000
తాలుకాయలు	5,000 -14,000
	ఎసి
334	13,000 - 24,000
నెం.5	22,000 - 22,000
341	18,000 - 22,000
4884	18,000 - 18,000
తేజ	10,000 - 23,500
బడిగి	12,000 - 26,000
దేవనూరు డీలక్స్	21,500 - 21,500
తాలుకాయలు	5,000 -13,000

బడిఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

బడిఈడు పిల్లలందరూ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి జిఎంసి నోడల్ అధికారులను, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో నగరంలో బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్చే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి సచివాలయం పరిధిలో 5 ఏళ్ల నుండి 18 ఏళ్లలోపు పిల్లల్లో బడికి వెళ్లని వారి వివరాలు ఎడ్యుకేషన్ సెక్రెటరీల ద్వారా సేకరించాలని, నోడల్ అధికారులను ఆదేశించారు. బడికి వెళ్ళని వారిలో ర్యాట్ పికర్స్ పిల్లలు, వలసలు వచ్చిన వారి పిల్లలపై నోడల్ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. రెండ్రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. నగరంలో బడి ఈడు పిల్లలు ఏఒక్కరూ బడికి వెళ్ళకుండా ఉండకూడదని తెలిపారు .సమావేశంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, డి.రవీంధ్ర, ఎస్.ఈ. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ కార్మికుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

జిఎంసి, ప్రజారోగ్య మలేరియా విభాగంలో పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన కార్మికుడు బండి రాజు కుటుంబానికి నగర కమిషనర్ కీర్తి చేకూరి ఎక్స్‌గ్రేషియా అందచేశారు. సోమవారం కమిషనర్ తన చాంబర్‌లో బయాలజిస్ట్ మధుసూదన్‌తో కలిసి రాజు భార్య రమణకు ఎక్స్‌గ్రేషియా రూ.2 లక్షల చెక్‌ని అందించారు.

నారాకోడూరు జడ్‌పిహెచ్ఎస్‌కు జాతీయ క్రీడా ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి - చేబ్రోలు: జాతీయ క్రీడా ప్రతిభా పురస్కారానికి నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం ఏడు కొండలు తెలిపారు. జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పాఠశాలలను ఎంపిక చేశారని అన్నారు. ఈ పురస్కారాన్ని పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, వ్యాయామ ఉపా ధ్యాయులకు పురస్కారాన్ని అందించినట్లు డీఈవో తెలిపారని అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం రోజున క్రీడల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ పురస్కారం అందు కోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

CIET
CHALAPATHI INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY

CHALAPATHI
INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
(AUTONOMOUS)
Chalapathi Nagar, Lam, GUNTUR – 522034
(Accredited by NAAC with 'A' Grade, An ISO 9001-2015 Certified)
(Approved by AICTE, Affiliated to ANU)
Phone: 0863-2524112, 113 www.chalapathiengg.ac.in

ADMISSIONS INTO CATEGORY "B" SEATS 2023-2024

Applications are invited from eligible candidates for admissions into category "B" seats in the following Engineering courses.

COURSES / BRANCH	CSE	ECE	CAI	CSD	CSC	CSM	CSIT	EEE
B.Tech	54	54	18	18	18	18	27	18
M.Tech	6	6 (VLSI&ESD)	-	-		-	-	-

Application forms can be directly collected from the college office or can be downloaded from website. Filled applications with relevant certificates and registration fee of Rs. 500/- should be submitted in college office in person on or before 29/08/2023.The admissions will be made based on the guidelines issued by APSCHE. For details contact: 9848083358.

PRINCIPAL

ప్రకటన

గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలం, ముట్లూరు గ్రామ వాస్తవ్యులు నా క్లైంట్ అయిన మొవ్వా బుల్లియ్య తండ్రి (లేటు) పాపయ్య ద్వారా సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా –

నా క్లైంట్ కు చెందిన ముట్లూరు రెవెన్యూ గ్రామంలోని స్టాంపు నెం.2031/2002, డి నెం.86/బిలో య.1-05 సెంట్లు మాగాణి భూమి మరియు స్టాంప్ నెంబరు 2272/ 2005, డి నెం. 86/బిలో య.0-50 సెంట్లు దస్తావేజులు ఫోటో స్టాట్ నిమిత్తం 10 – 8 – 2023 వ తేదీన సదరు ఒరిజినల్ దస్తావేజులను తీసుకొని ముట్లూరు గ్రామం నుండి వట్టిచెరుకూరు మండల కేంద్రమునకు ద్విచక్ర వాహనంపై వెళ్ళుచుండగా మార్గమధ్యంలో దస్తావేజులు జారిపోయినవి. వట్టిచెరుకూరు నుండి ముట్లూరు గ్రామం వరకు వెతికినప్పటికీ, మార్గమధ్యంలో కనిపించిన వారిని అడిగినప్పటికీ, సదరు దస్తావేజు దొరకలేదు.సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియపరచగలరు. అట్లు తెలియపరచని యెడల దస్తావేజు ఎవ్వరైనను ఏ విధంగానైనను అన్యాక్రాంతములు చేసినచో అవి చెల్ల నేరవు అట్లు కాక సదరు దస్తావేజును అన్యాక్రాంతములు చేసిన వారిపై నా క్లైంట్ అయిన మొవ్వా బుల్లియ్య తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు భాద్యులగుదురు.

ఇట్లు
తాడిబోయిన శ్రీనివాసరావు,
అడ్వకేట్ నోటరీ చేబ్రోలు.
9985037928,
9704070370.

IN THE COURT OF THE HON'BLE
PRL.DIST. JUDGE: GUNTUR
I.A.No:428/2023 in O.S .No: 388/2014

Between:
M/s.IJM(India) Infrastructure ltd,
Hyderabad rep.by it's Authorised
Signatory. ….Petitioner/Plaintiff
And
Gudi Bhaskar and Others
…Respondents/Defendants

To.
R-5:Syamala Kishore Reddy,
S/o.Adinarayana Reddy, R/o.Flat No.305,
Tirumala Palace, 5th lane Brundavan
Gardens, Guntur (City& Dist).

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం: 428/2023 లో R-5 అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:04-09-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణ లు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:04-09-2023

ఎ.రమాదేవి,
ఎ.అశోక్ రెడ్డి,
పిటీషనరు/ వాది తరపు న్యాయవాదులు,
అరండల్ పేట, గుంటూరు.

నోటీసు ప్రకటన
నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
డేటార్ ఐ.పీ.నెం.56/2023

బిట్వీన్
గర్రే కళ్యాణ్ ...పిటిషనరు
వర్సెస్
1.వేముల రమేష్, Pro., of నేహ ఫ్యాషన్స్, షాప్ నెం.330, ఎంజిసి మార్కెట్, చీరాల.
2.గొల్లపూడి రవీంద్రనాథ్, Pro., of వెరైటీ ఫ్యాషన్స్, షాప్ నెం.96, ఎంజిసి మార్కెట్, చీరాల.
3.సురేష్, Pro., of ss హండ్లూమ్స్, శ్రీ రంగ విహార్ అపార్ట్మెంట్, స్వర్ణ రోడ్, చీరాల.
4.నేరెళ్ళ కిరణ్ కుమార్, S/o.కోట్వేర్వరరావు, Pro., of శ్రీ ఆంజనేయ ఖాదీ బండార్, Dr.No.35-9-734, శారద కాలనీ, 26th లైన్, గుంటూరు.
5.ఎస్.శ్రీనివాసరావు,Dr.No.35-6-635, శారద కాలనీ, 26th లైన్, గుంటూరు.
6.ఎండేటి పవన్ కుమార్, సింహాచలం రోడ్, పైనాపిల్ కాలనీ, విశాఖపట్నం.
7.బిక్కి శ్రీనివాసరావు, Dr.No.6-25, ఇర్లపాడు గ్రామం, శావల్యాపురం మండలం. ...రెస్పాండెంట్లు

సదరు పై నెంబరు పిటిషనులో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్లు ఐన 1 to 7 వారుల పై ఐపి దాఖలు చేయగా, వీరు కాకుండా ఇంకను ఎవరైనా ఉన్న యెడల పై కోర్టు యెదుట ది.27-09-2023వ తేదీన ఉదయం 10-30 నిముషాలకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు లేని యెడల, పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేదీ:27-09-2023

పి.హరనాధ బాబు,
బి.సలీమ్,
పిటిషనర్లు తరుపు న్యాయవాదులు,
నరసరావుపేట, సెల్ నెం.8008589800.

ధర్నా చేస్తున్న బాధితులు, సిపిఎం నాయకులు

ఆర్వోబీ బాధితలకు న్యాయం కోసం సిపిఎం ధర్నా

ఇళ్లు ఇచ్చే వరకూ అద్దె రూపంలో పరిహారానికి హామీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని జానపాడు రోడ్డు హైవేకు ఇరువైపులా నివాసం ఉంటున్న పేదలకు న్యాయం చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నేపథ్యంలో అక్కడ నివాసం ఉంటున్న వంద కుటుంబాల వరకూ నోటీసులు జారీ చేశారని చెప్పారు. కూలీనాలీ చేసుకుని జీవనాధానం సాగించే పేదల ఆ ప్రాంతంలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నారని, ఉన్నట్టుండి ఖాళీ చేయాలంటే వారెక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. మెరుగైన ప్రత్యామ్నాం చూపాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చి చర్చించారు. బాధితుల్లో అర్హులకు టిడ్కో ఇళ్లలో ప్లాట్లు లేదా, జగనన్న కాలనీల్లో స్థలం కేటాయించి ఇళ్లు కట్టిస్తామని, అప్పటి వరకూ అద్దె రూపంలో పరిహారం ఇస్తామని హామీనిచ్చారు. ధర్నాలో డి.గంగాలు, ఎం.శంకర్రావు, సిహెచ్.వెంకటేశ్వర్లు, రాములు, రామకోటయ్య, శ్రీను, డి.మంగమ్మ, వి.రాజేశ్వరి, బి.గంగ పాల్గొన్నారు.

ముక్త్యాల రాజా విగ్రహానికి పూలమాలలేసిన అనంతరం నివాళు లర్పిస్తున్న కెసిపి ఉద్యోగులు

ఘనంగా ముక్త్యాల రాజా 51వ వర్ధంతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

రాజా వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ (ముక్త్యాల రాజా) 51వ వర్ధంతిని నాగార్జున సాగర్‌లో సోమవారం కెసిపి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విజయపురిసౌత్‌లోని కెసిపి పార్కు సెంటర్లో ముక్త్యాల రాజా విగ్రహానికి మాచర్ల కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగులు పూలమాలలేసి నివాళులర్పించారు. కెసిపి జనరల్ మేనేజర్ వి.వెంకట రమణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ముక్త్యాలరాజు మూల పురుషుడన్నారు. ఆయన సొంత నిధులను ఖర్చు పెట్టి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నమూనాలను తయారు చేయించారని, ఆ రోజుల్లో డాక్టర్ ఖోస్లా కమిటి సాగర్ వచ్చినప్పుడు ఈ ప్రాంత ప్రజలను సంఘటిత పరిచి ఇక్కడి అటవీ ప్రాంతంలో రోడ్డు మార్గాన్ని ఎంతో వ్యయప్రయాసాలకోర్చి నిర్మించారని తెలిపారు. సాగర్ ప్రాజెక్టు నిర్మించటం వల్ల గుంటూరు, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో పొలాలు సస్యశ్యామలం అవుతాయని ఖోస్లా కమీటికి వివరించి, ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు వచ్చేలా కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలోవెల్ఫేర్ ఆఫీసర్ బి.వెంకటేశ్వరరావు, డిజిఎంలు రామకోటేశ్వరరావు, ఆనంద్‌రెడ్డి, ఎజిఎంలు చారి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎజి రామిరెడ్డి, సినియర్ మేనేజర్ శేషంరాజు, చంద్రశేఖర్, సంద్ర ప్రసాద్, సిఐటియు నాయకులు బి.మహేష్, ఐఎన్‌టియుసి అధ్యక్షులు శివయ్య, జనరల్ సెక్రెటరీ జి.నారాయణ, శ్రీనివాసరెడ్డి, మహేష్, అప్పలరాజు పాల్గొన్నారు.

ఉద్యోగం పేరుతో రూ.లక్షల మోసం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తనకు తన తమ్మునికి ఉద్యోగం ఇప్పిస్తానని ఒక యువకుడు తమ వద్ద రూ.60 లక్షలు తీసుకున్నాడని అడపాల రామకృష్ణకుమార్ అనే వ్యక్తిపై సత్తెనపల్లి పట్టణం రాజులకాలనీకి చెందిన సోదరులు ఫిర్యాదు చేశారు. తమకు ఉద్యోగాలు ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే చంపాడానికి ప్రయత్నిస్తున్నారని వాపోయారు.

కారంపూడి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెయిన్‌బో పాఠశాలలో వెల్డింగ్ పనుల కోసం వెళ్లిన సందర్భంలో తన ద్విచక్ర వాహనాన్ని పాఠశాలలోనే రాత్రిళ్లు ఉంచానని, తెల్లవారేసరికి చోరీకి గురైందని, పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గుంటూరుకు చెందిన వెల్డింగ్ కార్మికుడు ఫిర్యాదు చేశారు.

పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'జగన్నన్నకు చెబుదాం'లో కుటుంబ, ఆర్థిక, మోసం తదితర వివాదాలపై ప్రజల నుండి అర్జీలు రాగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి స్వీకరించారు. ఈ ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. అర్జిదార్లకు నరసరావుపేట పట్టణానికి చెందిన వందనపు కోటిసూర్య ప్రకాశరావు జ్ఞాపకార్థం ఆయన భార్య కోటిరత్నం, కుమారులు శరత్‌చందు, శేఖర్ భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఆర్.రాఘవేంద్ర, ఎఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్, డీఎస్పీలు కె.వి మహేష్, పి.రాజు, యు.రవిచంద్ర, సిఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి రజిని అండతో పొలం కబ్జాకు యత్నం

గ్రామ శివారులోని 1.47 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ఆ భూమిపై కన్నేసిన గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రాచమంటి చింతారావు కబ్జాకు యత్నిస్తున్నాడని యడ్లపాడు మండలం వంకాయలపాడుకు చెందిన దావల ఏసోబు అనే రైతు ఫిర్యాదు చేశారు. చింతరావు నకిలీ పత్రాలు సృష్టించి తనపై దౌర్జన్యం చేస్తున్నాడని యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా వైసిపి నాయకునికే ఎస్‌ఐ మద్దతుగా వ్యవహరిస్తున్నారని, చింతారావుకు మంత్రి విడదల రజిని అండదండలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగమంటూ మోసం

ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగ అవకాశం ఇప్పిస్తామని చెప్పగా బాపట్లలోని మైండ్‌వేవ్ ఇన్ఫర్మాటిక్స్ అనే సంస్థకు రూ.2.20 లక్షలు చెల్లించి ఏడాదైనా ఉద్యో అవకాశం కల్పించలేదని, డబ్బులు తిరిగివ్వాలని అడుగుతున్నా ఇవ్వడం లేదని, సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు స్పందించడం లేదని సత్తెనపల్లి పట్టణానికి చెందిన గొట్టం మల్లిఖార్జునరావు ఫిర్యాదు చేశారు. తమది వ్యవసాయ కుటుంబమని, ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసిన తనకు ఉద్యోగం వస్తుందనే ఆశతో అప్పు చేసి డబ్బులు చెల్లించానని తెలిపారు.

బంధువుల నుండి ప్రాణహాని

ఆస్థి వివాదంలో సమీప బంధువులైన రాతల రామాంజనేయ నాయక్, రాతల సారు నాయక్, రాతల సౌజన్య భాయ్, రాతల కృష్ణనాయక్ హరీష్ నాయక్ నుండి తనతోపాటు తన కుమార్తెపైనా దాడి చేశారని మాచవరం మండలం ఎన్‌పి తండాకు చెందిన రాతల హనుమంతరావు అనే వృద్ధుడు ఫిర్యాదు చేశారు. తన బంధువుల నుండి తమకు ప్రాణహాని ఉందని, దీనిపై మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయడం లేదని తెలిపారు. తమకు రక్షణ కల్పించాలని కోరారు.

డబ్బు తీసుకుని నమ్మించి మోసం

తమ గ్రామానికి శ్మశాన వాటిక సమస్యపై కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన సందర్భంలో ఓ విలేకరి పరిచయం అయ్యాడని, తమ కుటుంబానికి చెందిన మరో సమస్యను పరిష్కరిస్తానని నమ్మించి రూ.39 వేలు తీసుకున్నాడని కారంపూడి మండలం మిరియాలకు చెందిన గంటెనపల్లి లక్ష్మి ఫిర్యాదు చేశారు. ఇప్పుడు సమస్యను పరిష్కరించకపోగా డబ్బులు తిరిగివ్వాలని అడుగుతుంటే దుర్భాషలాడుతున్నాడని వాపోయారు.

అద్దె చెల్లించకుండా బెదిరింపులు

ఏడాది క్రితం తమ ఇంట్లో అద్దెకు వచ్చిన భాగ్యలక్ష్మి అనే మహిళ అద్దె చెల్లించడం లేదని, ఇంటినీ ఖాళీ చేయడం లేదని పిడుగురాళ్ల పట్టణం యూనియన్ బ్యాంకు లైన్‌కు చెందిన వృద్ధురాలు ఆలేటి వెంకట్రావమ్మ ఫిర్యాదు చేశారు. తనపై అట్రాసిటీ కేసు పెడతానంటూ బెదిరిస్తున్నారని, పిడుగురాళ్ల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా, పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడినా తనకు న్యాయం జరగలేదని వాపోయారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్ప రవిశంకర్‌రెడ్డి

అదనపు కట్నం కోసం వేధింపులు

తన పెద్ద కుమార్తెకు తమ గ్రామానికే చెందిన దొడ్ల శివరామయ్యతో 20 ఏళ్ల క్రితం వివాహం చేశామని, అప్పటి నుండీ అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని దుర్గి మండలం ఓబులేసునిపల్లెకు చెందిన బత్తుల వెంకయ్య ఫిర్యాదు చేశారు. తన అల్లుడు మద్యం తాగి తన కుమార్తెను కొడుతున్నాడని, వేధింపులు తట్టుకోలేని ఆమె ఓసారి ఆత్మహత్యాయత్నం చేశారని తెలిపారు. అప్పటి నుండి తన కుమార్తెను తమవద్ద పెట్టుకున్నామని, అయినా అల్లుడు పెరుగుతూనే ఉన్నాయని వాపోయారు. దీనిపై దుర్గి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. తమ అల్లుడు నుండి కుమార్తెకు రక్షణ కల్పించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అనంతరం సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, వివిధ సంఘాల నాయకులు , గిరిజన, మహిళా రైతులు

గిరిజనుల భూముల జోలికొస్తే సహించం

- మంత్రి రాంబాబు అండతో బెదిరిస్తున్న వైసిపి నాయకులు
- చేజర్ల భూముల్లో మైనింగ్ నిలిపేసి గిరిజన రైతులకు పట్టాలివ్వాలి
- అప్పటి వరకూ పోరాటం : సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్
- 'జగనన్నకు చెబుదాం'లో కలెక్టర్‌కు సిపిఎం, ప్రజా సంఘాల వినతి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

గిరిజనులే కదా? అని చిన్నచూపు చూసినా, వారికి ద్రోహం చేయాలని చూసినా సహించేది లేదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ హెచ్చరించారు. గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పిస్తామని ఒకవైపు ప్రభుత్వం ప్రచారం చేస్తూనే మరోవైపు అదే భూముల్లో అక్రమ తవ్వకాలకు అనుమతులు ఇస్తున్నారని మండిపడ్డారు. నకరికల్లు మండలం చేజర్లకు చెందిన గిరిజన రైతులతో కలిసి 'జగనన్నకు చెబుదాం'లో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ చేజర్లలో 50 ఎకరాల ప్రభుత్వ భూమిని 20 కుటుంబాలకు చెందిన వారు తరరాలుగా చేసుకుంటున్నారని, వీరికి నోటీసులేమీ ఇవ్వకుండానే రెవెన్యూ అధికారుల మైనింగ్ అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు? ప్రభుత్వ భూమి అయినా సరే సాగుదారుల వద్ద నుంచి తీసుకోవాలంటే ముందు సర్వే చేసి, గ్రామసభలు జరిపి, పరిశీలన చేసి, అభ్యంతరాలేమీ లేకపోతేనే మైనింగ్‌కు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అక్రమ తవ్వకాల కోసం రైతులపై రౌడీషీటర్‌లు దౌర్జన్యం చేస్తున్నారని, ఇది దుర్మార్గపు చర్యని అన్నారు. నాడు అడవుల్లో ప్రస్తుతం మైనింగ్ అనుమతులిచ్చిన ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులను అప్పటి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాడు సర్పంచ్‌గా వ్యవహరించిన అంజిరెడ్డి సేకరించి గిరిజన కాలనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం అదే భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వారికి మరే ఆధారము లేదని వివరించారు. మంత్రి అంబటి రాంబాబు అండ చూసుకుని వైసిపి నాయకులు ఆ భూములను ఖాళీ చేయాలని రైతులను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూములలో మైనింగ్ జరగకుండా నిలిపేసి గిరిజన రైతులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. దీనికోసం సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాబు, వినుకొండ నియోజకవర్గం కార్యదర్శి పి.విజయ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆర్.ప్రసన్నకుమార్, పిడిఎం జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, పిడిఎఫ్ సభ్యులు ఎన్.రామారావు, నంగారా భేరి సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణనాయక్, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటానాయక్, ఎరుకుల కుల వృత్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.అంజి, బాధిత గిరిజన రైతులు పాల్గొన్నారు.

బషీర్‌బాగ్ ఉద్యమ స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమం

విద్యుత్ అమర వీరుల సంస్మరణ సభలో వక్తలు పిలుపు

బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల 23వ వర్ధంతి సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాలో బషీర్ బాగ్ కాల్పుల్లో మృతి చెందిన అమరులు రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిల చిత్ర పటాలకు ఘన నివాళులర్పించారు. బషీర్‌బాగ్ స్ఫూర్తితో విద్యుత్ బిల్లులు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో సామాన్యుల నడ్డి విరుస్తున్న పాలకులపై మరో విద్యుత్ ఉద్యమం చేపట్టాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపిచ్చారు.

ప్రజాశక్తి - తాడేపల్లి : ఉండవల్లిలోని సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం వల్లభాపురం వెంకటేశ్వరరావు అధ్యక్షతన బషీర్బాగ్ విద్యుత్ అమరవీరుల 23వ వర్ధంతి జరిగింది. బషీర్ బాగ్ కాల్పుల్లో మృతి చెందిన అమరవీరులు రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డిల చిత్ర పటాలకు రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నూతన విద్యుత్ విధానాల పేరుతో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు ఎన్నడూ లేని విధంగా విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ బారాలను అడ్డగోలుగా పెంచడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా పెంచుతున్న విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా ప్రజలంతా మరో బషీర్బాగ్ పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి , కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు డివిజన్ నాయకులు ఈమని రామారావు సిహెచ్ సుందర్రావు ఎస్ కే ఎర్ర పేరు గడ్డం కష్ణ అత్తలూరి వీర వెంకయ్య షేక్ ఖాదర్ బాబా పి రాఘవులు టి బక్కిరెడ్డి గాంధీ శివయ్య పార్థసారథి కుంభ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉండవల్లిలో

తాడేపల్లిలో

ప్రజాశక్తి-తాడేపల్లి: బషిరాబాగ్‌లో వీరోచత విద్యుత్ ఛార్జీల వ్యతిరేక పోరాటంలో అమరులైన సత్తెనపల్లి రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలకు తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, రూరల్ మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకట రెడ్డి, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టె కరుణాకరరావు, సోలా ముత్యాలరావు, డివి భాస్కర్‌రెడ్డి, బర్నబస్, కె.వెంకటయ్య, ఎస్‌కె బాష, గంజి శ్రీనివాసరావు, బిట్రా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక గుజ్జనగుండ్ల సెంటర్‌లో వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిపియం నాయకులు ఆది నికల్సన్, పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు, నగర కమిటీ సభ్యులు షేక్. ఖాసింషహీద్, ఖాసింవలి, తదితరులు పాల్గొని అమర వీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - పెదకాకాని :సుందరయ్య నగర్‌లో విద్యుత్ అమరుల చిత్ర పటాలకు సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ , నాయకులు ఎన్ శివాజీ, బి సాంబయ్య పూలమాలవేసి నివాళులర్పించారు.

ఫిరంగిపురం : పొనుగుపాడు గ్రామంలో విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు సిపిఎం నాయకులు ఎస్‌ఎం వలి, జి వెంకటేశ్వరరావు, నరసింహచారి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-తెనాలి : స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో సోమవారం విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ ఎన్. రాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. సభలో

తెనాలిలో

సిపిఎం పట్టణ కార్యదర్శి కె బాబు ప్రసాద్, షేక్ హుస్సేన్ వలి, రావూరి శివకృష్ణ, బ్రహ్మారెడ్డి, కె రవికుమార్, జి వెంకటసుబ్బయ్య, చుక్కపల్లి శేషగిరిరావు తదితరులు అమరుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన్ కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో విద్యుత్ అమరులకు ఘన నివాళులర్పించారు. గుంటూరు చానల్ పోరాట సంఘం కన్వీనర్ నరిశెట్టి ఆచార్యులు అధ్యక్షత కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి రమేష్‌బాబు, సిఐటియు నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయ పోరాట నాయకులు గారపాటి రమేష్, అఖిలపక్ష గుంటూరు ఛానల్ పోరాట సంఘం కో కన్వీనర్ కుర్రా హరిబాబు,నాయకులు కె శివరావు, డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు: మేడికొండూరు మండలం ఎలవర్తిపాడు గ్రామంలో విద్యుత్ ఛార్జీలు పెంపుపై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గుంటూరు జిల్లా

నరసరావుపేటలో

గుంటూరులో

పెదనందిపాడులో

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బైరగాని శ్రీనివాసరావు మండల నాయకులు బొట్ల రామకృష్ణ, ఎస్‌కె షరీఫ్, ఎస్‌కె జుబీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమర వీరుల రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు స్థానిక పల్నాడు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం పట్టణ కమిటీ నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్.సిలార్ మసూద్ తదితరులు నివాళులర్పించారు.

ప్రజాశక్తి - ముప్పాళ్ల : మండలంలోని మాదలలో విద్యుత్ అమరుల సంస్మరణ సభ నాయకులు మార్పుల వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ నాయకులు పఠాన్ సైదాఖాన్, ఇందూరి సత్యనారాయణ రెడ్డి, గడ్డం రామారావు, తోట వెంకటేశ్వర్లు, జవ్వంగుల బాబురావు, కంచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మేడికొండూరులో

పొనుగుపాడులో


ముప్పాళ్లలో

బెదురులంక హీరో కార్తికేయ హంగామా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రేక్షకుల ఆదరణే సినీ హీరోలకు కొండంత అండ అని ప్రముఖ హీరో కార్తికేయ అన్నారు. బెదురులంక సినిమా సక్సెస్ మీట్ నాజ్ థియేటర్లలో సోమవారం జరిగింది. అభిమానులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు దన్యవాదాలు తెలిపారు. అభిమానుల సందడి మధ్య థియేటర్‌లోని తెరవద్దకు వచ్చి ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగించారు. తన సినిమా సక్సెస్ చేసినందుకు ప్రజలకు రుణపడి ఉంటానని, మరింత ఆదరించి రికార్డు సృష్టించాలని ఆయన ఆకాక్షించారు.

సత్తా చాటిన నాట్కో విభాగం నర్సులు

రెండు విభాగాలల్లో ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

హైదరాబాద్ బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఈ నెల 25, 26 వ తేదీల్లో జరిగిన జాతీయ ఆంకాలజి నర్సింగ్, సింపొజియం అడ్వాన్స్డ ఆంకాలజీ నర్సింగ్ సదస్సు లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో క్యాన్సర్ నర్సింగ్ సిబ్బంది సత్తా చాటారు. ఈ సదస్సులో దేశావ్యాప్తంగా 1200 మంది హెడ్‌నర్సు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు. అందులో నాట్కో క్యాన్సర్ కేంద్రం నుంచి ఏడుగురు పాల్గొన్నారు. డాక్టర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో వెళ్లిన బృందానికి ప్రశంస పత్రాలతో పాటు నగదు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా నర్సింగ్ సిబ్బంది కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో క్యాన్సర్ ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది విజయం సాధించడం పై సంతోషాన్ని వ్యక్తం చేశారు. పోస్టర్ ప్రెసెంటేషన్‌లో మూడో విభాగంలో హెడ్ నర్సు దాసరి రోజ్ రాణి, జి గౌరీ కల్యాణి, కె రాజ్యలక్ష్మి బహుమతులను సాధించుకున్నారని అదేవిధంగా క్విజ్ పోటీల్లో స్టాఫ్ నర్సులు జి ఉషారాణి, కె వెంకట సుబ్బమ్మ లకు ప్రథమ బహుమతులను సాధించుకున్నారని ఆయన కొనియాడారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం హెడ్ నర్సు రోజ్ రాణి నర్సింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో రూ.5వేలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. రిటైర్డ్ అయ్యే లోగ ప్రశంస పత్రం ఇస్తారో లేదో అనుకున్నా.. చివరకు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా కలెక్టర్ యం వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నందుకు గర్వంగా ఉందని రోజ్ రాణి అన్నారు. ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పకడ్బందీగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ వైద్యారోగ్యశాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖపై మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఎన్‌సీడీ, సీడీ సర్వే నిర్దేశిత లక్ష్యాల మేరకు నూరు శాతం పూర్తి చేయాలని, ఫ్యామిలీ వైద్యుని విధానం క్యాంపులు సక్రమంగా నిర్వహించాలన్నారు. దోమలు వలన వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలు, పారిశుధ్యాన్ని మెరుగుపర్చటానికి సంబంధించిన అంశాలను ఎఎన్‌ఎంలు యాప్‌లో నమోదు చేసేలా పర్యవేక్షించాలన్నారు. బడి మానేసిన పిల్లల్ని బడిలో చేర్పించటం, మాతృమరణాల నివారణ, బాలింతలు, గర్భిణీలతో రక్తహీనత నివారణ, తదతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రావణబాబు, ఐసీడీఎస్ పీడీ మనోరంజని, డిఇఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

మెగా చెక్కును అందచేస్తున్న కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

33,857 మందికి విద్యాదీవెన

ప్రజాశక్తి-గుంటూరు

విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, ప్రాథమిక విద్య నుంచి ఉన్నత స్థాయి విద్య వరకూ, అలాగే విదేశీ విద్యను సైతం ఉచితంగా అందించేందుకు అవసరమైన నిధులను విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రమం తప్పకుండా జమ చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.సోమవారం సిఎం జగన్మోహన్‌రెడ్డి చిత్తూరు జిల్లా నగరి నుంచి విద్యాదీవెన నిధులు జమ చేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌తో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో విద్యాదీవెన 2023 సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ వరకూ మొదటి త్రైమాసికానికి సంబంధించి 33,857 మంది విద్యార్థులకు మంజూరు చేసిన రూ.28.29 కోట్లు మెగా చెక్కును విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతరామాంజనేయులు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పోరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్నప్రతిభావంతుల సహాయక కార్పరేషన్ ఛైర్ పర్సన్ పఠాన్ ముంతాజ్ పాల్గొన్నారు.

నీరుకొండలో

అధిక ధరలపై సిపిఎం సమరభేరి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్, తాడేపల్లి

రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాజధాని గ్రామాల్లో అధికధరలపై సిపిఎం నిర్వహించే సమరభేరీ జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఈమని అప్పారావు, రాజధాని డివిజన కార్యదర్శి ఎం రవి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం మంగళగిరిలో, నీరుకొండ తాడేపల్లిలో పోస్టర ఆవిష్కరించారు. తాడేపల్లి పట్టణంలో నులకలపేట, ఎర్రగడ్డ, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ప్రసంగించారు. ఈ నెల 30 నుంచి సెప్టెంబర 4 వరకు జరిగే సిపిఎం సమరభేరి ప్రచారోద్యమాన్ని జయప్రదం చేయాలనికోరారు.నీరుకొండలో సిపిఎం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు ఎం భాగ్యరాజు, నాయకులు తోకల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి సిపిఎం కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి. కోటేశ్వరి, మొసలి పకిరయ్య, గండికోట బాబు వరప్రసాద్, ఎస్. సుమ తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి కార్యక్రమంలో నులకపేట శాఖ కార్యదర్శి ఎ.శౌరిబ ర్తులం, ఏషయ్య పాల్గొన్నారు.

మంగళగిరిలో

33,848 తల్లుల ఖాతాకు రూ.30.23 కోట్లు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి సోమవారం చిత్తూరు జిల్లా కదిరి నుండి రాష్ట్ర వ్యాప్తంగా 9, 32, 235 మంది విద్యార్ధులకు గాను వారి తల్లుల 8,44,330 మంది ఖాతాలో ఫిజు రీ-యింబ ర్స్మెంట్ కింద రూ 630.44 కోట్లను 2022-23 వార్షిక సంవత్సరము ఏప్రియల్-జూన్ త్రైమాసికానికి నిధులు వారి తల్లుల ఖాతాలో విడుదల చేసే కార్యక్రమాన్ని కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డితో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ విద్యార్థిని, విద్యార్ధులు వారి తల్లులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పూర్తి ఫీజు రీ-యింబర్స్మెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాకు సంబంధించి మొత్తం 37,012 మంది విదార్ధులకు గాను 33,848 మంది తల్లుల ఖాతాలో రూ 30.23 కోట్ల జమ కానున్నాయన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేడు పూర్తి ఫీజు రీ-ఇంబర్స్ మెంట్ కింద రూ 680.44 కోట్ల నిధులు విడుదల చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాకాధికారి ఓబుల నాయుడు, షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ ఖాజా వలి, విద్యార్థిని, విద్యార్ధులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఇహెచ్ఎస్ ఒపిడి ప్రత్యేక విభాగం ప్రారంభం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సమస్యలు త్వరితగతిన తీర్చడంలో భాగంగా వైద్య సేవలు అందించేందుకు ఈ.హెచ్.యస్ ఓ.పి.డి. ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ శివ శంకర్ లోతేటి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక లింగంగుంట్ల ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక విభాగాన్ని వారు కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన పల్నాడు జిల్లాలో 55 నెట్వర్క్ ఆసుపత్రులు ఉన్నాయని ప్రైవేటు,గుంటూరు జి.జి. హెచ్ ఆసుపత్రిలతో కలిపి సుమారు 110 సెంటర్ లలో ఈ.హెచ్.యస్ వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రోజుకు ఒక ప్రత్యేక విభాగ వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దీర్ఘ కాలిక వ్యాదులు సుమారు 25 వాటికి నిపుణులైన వైద్య బృందంతో వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి వారి పేర్లను నమోదు చేసుకొని కళ్ళు లేని వారికి కళ్ళు అందించాలన్నారు. నూతనంగా ఏరియా అస్సుపత్రికి న్యూట్రిషన్ రీహాబిలిటేషన్ సెంటర్ అనుమతి లభించినట్లు చెప్పారు. కార్యకమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మంత్రు నాయక్, డి.సి.హెచ్. యస్. డాక్టర్ రంగారావు, ఆరోగ్య శ్రీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సునీలా తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు 210 అర్జీలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా, మండల అధికారులు మానవత్వం చూపాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాల్ లో సోమవారం జగనన్నకు చెబుదాం (స్పందన) ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించారు. పెద్ద ఎత్తున జిల్లా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటూ జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. నేటి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 210 దరఖాస్తులు వచ్చాయన్నారు.

పొలం వెబ్ ల్యాండ్ నమోదు చేయించండి

తాను కొనుగోలు చేసిన 3 ఎకరాల వ్యవసాయ భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని నూజెండ్ల మండలం కొత్త నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన లేళ్ల వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. కొనుగోలు చేసిన పొలంపై వ్యవసాయ రుణం పొందేం దుకు పొలం తను పేరిట ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉం టుందని, పని పూర్తయ్యేలే చూడాలనీ విన్నవించారు.

నివేశనా స్థలాల మంజూరుకు వినతి

తమకు నివేశన స్థలాలు కావాలని పలు మార్లు విన్నవించుకున్నప్పటికీ వాలంటీర్, సచివాలయ సిబ్బంది పట్టించుకోలేదని, తమకు న్యాయం చేయాలని మహిళలు ముంతాజ్, ఆయేషా,నజ్మా, ఆషా, షాహిదా, ఏసుబాబు తదితరులు జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. ఇరవైఐదేళ్లుగా పట్టణ సమీపంలోని ఎస్.ఆర్.కె.టి కాలనీలో అద్దె ఇళ్లలో నివా సం ఉంటున్నట్లు చెప్పారు. వ్యవసాయ కూలి పనులతో పాటు పట్టణంలో కూడా ఏద ఒకపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని అన్నారు.

ప్రభుత్వ భూమిగా చెబుతున్నారు

తమ కుటుంబ సభ్యుల నుండి వారసత్వం లభించిన భూమిని అసైన్మెంట్ ల్యాండ్ అని రెవిన్యూ అధికారులు చెబుతున్నారని బొల్లాపల్లి మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన పెద యోహాను ఫిర్యాదు చేశారు. 7.42 సెంట్లకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయని, వాటిని ప్రామాణికంగా తీసుకొని అసైన్మెంట్ ల్యాండ్ నుండి తన భూమిని తొలగించాలని రెవిన్యూ అధికారులు చుట్టూ మూడేళ్లుగా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు.

మానసిక వికలాంగురాలి పొలంపై కన్ను

పిడుగురాళ్ల మండలం కరాల పాడుకి చెందిన మానసిక వికలాంగు రాలు తోట పల్లి విజయలక్ష్మికి చెందిన 3.36 సెంట్ల భూమిపై పొలం ప్రక్కనే ఉండే కురా కుల వెంకాయమ్మ, వెంకట్రామిరెడ్డి, మద్దసాని వెంకటరెడ్డి, తదితరులు అక్రమంగా కాజేయలని చూస్తున్నారని ఆమె సమీప బంధువులు ఫిర్యాదు చేశారు. విజయలక్ష్మి తో సహా కలెక్టర్కు విజ్ఞపి చేశారు. విజయలక్ష్మి తల్లిదం డ్రులు చని పోవడంతో అమ్మమ్మ సంరక్షణలో మరో గ్రామం లో ఉంటున్నట్లు తెలిపారు.

పెన్షన్ పున్ణరుద్ధరించాలని వినతి

తాను ఆదాయపు పన్ను చెల్లిస్తున్నానంటూ తన పెన్షన్ తొలగించారని, తిరిగి పింఛన్ మంజూరు చేయిం చాలని మండల కేంద్రం ముప్పాళ్లకు చెందిన విక లాంగుడు గడిగుండ్ల రవిబాబు విజ్ఞప్తి చేశారు. పద్దెనిమిదేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమా దంలో గాయపడి పని చేయాలని పరిస్థితి ఏర్పడ టంతో, అప్పటి ప్రభుత్వ హయాంలో పెన్షన్ మంజూరు అయిందని చెప్పారు. తనకు ఆస్తి సాస్తులు లేవని చెప్పారు.

జనసేన జెండా కట్టామని పొలంలో గోతులు తీశారు

గత నెలలో గ్రామంలో పండుగ సందర్భంగా జనసేన ప్రభ ఏర్పాటు చేశామని అక్కసుతో గ్రామ వైసిపి నాయకులు కొపెల దేవ రాజ్, రమేష్, లింగంశెట్టి శ్రీనివాసరావు, శీలం ప్రసాద్ లు కక్ష పూర్వకంగా తమ పొలంలో గోతులు తీయించాడని తాము చిన్న సన్నకారు రైతులమని గోతులు పూడిచేందుకు ప్రయత్నం చేస్తే అడ్డుకుంటున్నారని ఈపూరు మండలం కొచ్చెర్ల గ్రామానికి చెందిన పసుపులేటి పిచ్చయ్య, బోయిన వీరరాఘవులు ఫిర్యాదు చేశారు. వీరికి మద్దతుగా వచ్చిన జనసేన వినుకొండ నియోజకవర్గ నిశ్శంకర శ్రీనివాసరావు వచ్చారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

ఇంటి ఆక్రమణ సమస్య పరిష్కరించండి

ఇంటిని కొనుగోలు చేసే క్రమంలో ఏర్పడిన వివా దాలతో మూడేళ్లుగా మానసికంగా కుంగి పోయానని, పోలీసుల సమక్షంలో ఇంటిలో చేరగా ఇటీవల ఇంటిని విక్ర యించిన వారే మళ్ళీ తనపై దాడి చేసి గాయపరిచారని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని భరంపేటకు చెందిన షేక్. వహీదా ఫిర్యాదు చేశారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి

గ్రామ శివారున ఉండే గిరిజన, యనాదుల కాలనీకి ఆనుకొని ఉన్న 9 ఎకరాల ప్రభుత్వ భూమిని తమ కాలనీ వాసులకు ఇంటి స్థలాలు కింద మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదించామని ఇది తెలుసుకున్న గ్రామ పెత్తందారులు ఆ భూమిలో అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరుపుతున్నారని కాలనిలో 1000 మందికి పైగా ప్రజలు 700 వరకు ఓటర్లు ఉన్నారని ఒక్కో ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు ఇరుక్కుని ఉంటున్నామని కారంపూడి మండలం నరమాలపాడు గ్రామ శివారు గిరిజన కాలనికి చెందిన యనాదులు ఎంపిటిసి సభ్యులు సుబ్బారావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ వారితో మాట్లాడుతూ నివేశన స్థలాలు కోసం దరఖాస్తు చేసుకోవాలని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

జగన్కు ఎందుకు రుణపడాలి ?: ప్రత్తిపాటి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అలుపెరగని పోరాటాలతో.. జగన్ సర్కారు ఉక్కిరిబిక్కిరి అవుతోందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పండరీ పురంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక ఒక్కొక్కరిపై రూ.2 లక్షల అప్పు తెచ్చి నందుకా? రూ.1500కే దొరికిన ఇసుకను రూ.10 వేలు చేసినందుకా?.. ప్రాథమిక హక్కులను నిర్వీర్యం చేస్తూ ప్రజలపైనే కేసులు నమోదు చేసి దమనకాండ చేస్తున్నందుకా? పేదవాడి విద్యుత్ బిల్లులు పదింతలు చేస్తున్నందుకా? దశబ్దాలుగా నడుస్తున్న పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నందుకు జగన్కు రుణపడి ఉండాలా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు.

'ఓటర్ల జాబితా పరిశీలనలో అధికారుల నిర్లక్ష్యం'

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గం ఓటర్ల జాబితా పరిశీలన పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని తెలుగుదేశం పార్టీమాచర్ల నియోజకవర్గం ఇన్ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలే కరుల సమావేశంలో మాట్లాడుతూ డబుల్ ఎంట్రీల పరిశీలనలో, టిడిపి నేతలు ఫిర్యాదు చేసిన ఓట్ల వెరిఫికేషన్ లో స్పందించడం లేదని వారిపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తానని హెచ్చ రించారు. మాచర్ల నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన ఓటర్ల జాబితా పరిశీలనలో 5 వేలకు పైగా ఓట్లను గుర్తించామని, అందులో 2500 ఓట్లు డబల్ ఎంట్రీలని అన్నారు. చనిపోయిన వ్యక్తుల స్థానంలో ఫోటోలు మార్ఫింగ్ చేసి ఓట్లు చేర్చారని, అవన్నీ బయటికి తీసున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితాలో అనర్హుల ఓట్లన్నీ తీసివేయాలని కోరారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నిజాయితీగా గెలవలేమని అల్లర్లు అరాచకాలు అవకతవకలకు పాల్పడి గెలుద్దామని చూస్తున్నారని ఆరోపించారు. ఈ మధ్యకాలంలో ఓ సుపారీ గ్యాంగ్ తో హత్య విషయంలో మాచర్ల నియోజకవర్గం వైసిపి సీని యర్ నాయకుడు ఒకరు, బేరసారాలు జరిపారని ఆరోపించారు. ఎవరిని చంపటానికి బే రసారాలు జరిపారో బయటకు తీస్తా నని, అన్నారు. ఈ నెల 31వ తేదీన లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా కొత్తపల్లి అడ్డరోడ్ నుండి బైరవనపాడు వరకు మూడు కిలోమీటర్ల పాదయాత్ర చేయ నున్నట్లు చెప్పారు. సమావేశంలో టిడిపి నాయకులు కె.దుర్గారావు, అన్వర్,అంజి పాల్గొన్నారు

మసీదు నిర్మాణానికి స్థలం కేటాయింపు

ప్రజాశక్తి- రెంటచింతల

మండలంలోని పాలువాయి జంక్షన్లో 195/బి సర్వే నెంబర్ 4 సెంట్ల స్థలాన్ని మసీదు నిర్మాణానికి కేటాయించినట్లు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. జంక్షన్లో వివిధ ఆలయాలు, చర్చిలు ఉన్న నేపథ్యంల తమ వర్గానికి న్యాయం చేయాలని కోరగా అప్పటికప్పుడు తహశీల్దార్ కట్టెకోట పుల్లారావుతో మాట్లాడి స్థలం కేటాయించేలా చర్యలు చేపట్టారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని ముస్లింలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో పఠాన్ హుస్సేన్ ఖాన్, అల్లాభక్షు, పల్నాడు టివి జాని, చాంద్ బాషా, సుబానీ,జాన్ ఖాన్, గఫార్ తదితరులు ఉన్నారు.

భాషను బతికించే బాధ్యత పిల్లలదే

ప్రజాశక్తి - యడ్లపాడు

స్థానిక నారాయణ స్కూల్ లో సోమవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా చైన్నై కి చెందిన బాలసాహితీ వేత్త డాక్టర్ బెల్లంకొండ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యంలోనే పఠనాసక్తి కలిగి వుండాలని, భాషను బతికించే బాధ్యత పిల్లలదేనని అన్నారు. అనంతరం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ సృజన, జెవివి పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.బుజ్జిబాబు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన తహశీల్దార్

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల నూతన తహశీల్దార్గా జి.సుజాత (ఐసి)గా బాధ్య తల స్వీకరించిన సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు. ఉప తహశీల్దార్, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘము రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. ఆచారి, గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆమెను అభినందించారు.

తహశీల్దార్ కు కాంగ్రెస్ విజ్ఞప్తి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని టిడ్కో గృహ సముదాయంలో ఓటర్ల సంఖ్య మేరకు ప్రత్యేక పోలింగ్ బూత్లు ఏర్పాటు చేయాలని పట్టణ కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల తహశీల్దా ర్ కు వినతిపత్రం అందజేశారు.

యానిమేటర్లను వేధింపులకు గురిచేయొద్దు

ఎపి వెలుగు యానిమేటర్ల ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి - తుళ్లూరు

సంబంధం లేని పనులు టార్గెట్ గా పెట్టి యానిమేటర్లను వేధింపులకు గురి చేయవద్దని యానిమేటర్ల ఉద్యోగుల సంఘం సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ అధికారులను కోరారు.మండలంలోని వి వో ఎ ల సమావేశం తుళ్ళూరులో విమల అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, యానిమేటర్లకు రూ. 26,000 వేలు వేతనం ఇవ్వాలని, యాని మేటర్లకు మూడేళ్ల కాలపరిమితి, 45 సంవత్సరాల వయోపరిమితి తక్షణమే రద్దు చేయాలని కోరారు.మూడేళ్లు నిండినవారు వీవో లో తీర్మానం చేస్తేనే వేతనం వేస్తామని చెప్పడం సబబు కాదని అన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. యానిమేటర్ల ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి విజయలక్ష్మి మాట్లాడుతూ, యానిమేటర్లకు జీతాన్ని వారి పర్సనల్ ఖాతాలోనే వేయాలని డిమాండ్ చేశారు. వివో ల మెర్జ్ విధానాన్ని ఆపాలని, యానిమేటర్లకు నిర్దిష్టమైన పని లేకపోవడం వల్ల ప్రతి పనికి యానిమేటర్ల ను బాధ్యులను చేయడం సరికాదని ,అర్హత మేరకు సీసీలుగా పదోన్నతి కల్పించాలన్నారు. గ్రేడింగ్ పద్ధతి మానుకోవాలని,కోళ్ళు, గేదెలు,గొర్రెలు, విత్తనాలను బలవంతంగా యానిమేటర్ లతో అమ్మకాలు చేయించే విధానం సరికాదని అన్నారు. యానిమేటర్ల ప్రచార యాత్రలో భాగంగా సమస్యలపై ఎంపిడివో శివన్నారాయణ,ఎపిఎం చిన వీరయ్యకు వినతి పత్రాలు ఇచ్చారు. కార్యక్రమంలో యానిమేటర్ల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా విమల, అనూష,కోశాధికారిగా అంజమ్మ, ఉపాధ్యక్షులుగా శిరీష, నాగమల్లేశ్వరి,అరుణ, సహాయ కార్యదర్శులుగా సరిత,సమాధానం, సంఘం గౌరవ అధ్యక్షులుగా యం భాగ్యరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న సిఐటియు దండా లక్ష్మీ నారాయణ

పొన్నూరు ఎమ్మెల్యేపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయండి

గుంటూరు జిల్లా ఎస్పీకి వైసిపి నాయకుల వినతి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్యపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోరుతూ వైసిపి నాయకులు,కార్యకర్తలు గుంటూరు జిల్లా ఎస్పీ ని కలిసి సోమవారం ఫిర్యాదు చేశారు. 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా ఎమ్మెల్యే ఇటీవల మన్నవ వెళ్ళి దళిత కులానికి చెందిన గ్రామ వాలంటీర్లకు, వైసిపి కార్యకర్తలకు వేలు చూపించి అసభ్యపదజాలంతో దూషిస్తూ వారిని అవమానించేలా మాట్లాడారని, వారిని బెదిరించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పొన్నూరు నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులంతా ఈ సందర్భంగా 'కిలారి రోశయ్య వద్దు-జగనన్న ముద్దు' అంటూ ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన ఇచ్చారు.

'ఆలపాటి పెళ్ళి కానుక' అందజేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణ 14వ వార్డు కొండపర్తి సూర్య ప్రకాశ రావు దంపతుల కుమార్తె స్వాతి వివాహం సందర్భంగా టిడిపి మాజీ మంత్రి ఆలపాటి రాజా సోమవారం పెళ్లి కానుక అందజేశారు. కానుకగా ఇచ్చిన తాళి బొట్టు, పట్టుచీర, సారెతో 14వ వార్డు టిడిపి ఇంచార్జి దొప్పల పూడి శ్యామ్, 16వ వార్డు కౌన్సిలర్ దివి అనిత, రాము, సత్యం తదితరులు ఆలపాటి తరపున వధువు స్వాతికి వాటిని లాంఛనంగా అందజేశారు.

పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-పెదకాకాని

పెదకాకాని పంచాయతి కార్మికుల సమస్యలు పరి ష్కరించే వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. స్థానిక పంచాయతి కార్యాలయం వద్ద సోమవారం ఎపి గ్రామ పంచా యతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు రూ.6,000 ఇస్తు న్నారని, పెరిగిన ధరలకు ఇది ఏమాత్రం సరిపోదని అన్నారు. టెండర్ కార్మికులకు మార్చిలో టెండర్లు ప్రతి పాదన పంపాల్సి ఉన్నప్పటికీ ఇంత వరకు టెండర్ ప్రతి పాదనలే పంపించలేదని, ప్రతినెలా జీతాలు ఇవ్వాలని అడుగుతున్నప్పటికీ నెలలు తరబడి జీతాల పెండింగ్ ఉన్నాయని, సబ్బులు, నూనె, మాస్కులు, గుర్తింపు కార్డులు ఇవ్వలేదని, పెరిగిన ధరలకు అనుకూలంగా జీతాలు పెంచాలని అడిగితే అధికారులు బెదిరిస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్.శివాజీ, నాగలక్ష్మి, అవాజు, రామస్వామి సంతోష్ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ బాడీసమావేశంలో మాట్లాడుతున్న వై.నేతాజీ

మేడికొండూరు మండలంలో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి- మేడికొండూరు

కొన్ని దశాబ్దాల నుండి మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రధానమైన సమస్యలను పరిష్కరించేందుకు అభివృద్ధి పనులకు వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జడ్పిటిసి సభ్యులు కందులు సిద్దయ్య అన్నారు. మండల కేంద్రమైన మేడికొండూరు వైసిపి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో మండల పరిధిలోని డోగిపర్రు, మంగళగిరిపాడు గ్రామాల్లో డొంక రోడ్లకు మోక్షం కలిగిందని చెప్పారు. రూ. 19 లక్షల నిధులతో డోగిపర్రు నుంచి విశదల అడ్డరోడ్డు వరకు డొంక రోడ్డు నిర్మాణం జరుగుతోందని, అదే విధంగా కొన్నేళ్లుగా కైలాసగిరి కొండమార్గానికి తారు రోడ్డు మోక్షం కలగలేదని, జిల్లా పరిషత్ నిధులతో జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హేనీ క్రిస్టినా ఆధ్వర్యంలో రూ.11 లక్షలు వ్యయంతో తారు రోడ్డు నిర్మాణం నిర్మించినట్లు చెప్పారు. మంగళగిరిపాడులోని గ్రామపంచాయతి నిధులతో డొంక రోడ్ల పనులు నిర్విఘ్నమంగా కొనసాగుతున్నాయని అన్నారు. వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నామని, ప్రజలందరూ వైసిపి వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. సమావేశంల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాజీ, మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పిటిసి సభ్యులు కందుల సిద్దయ్య

షూటింగ్ బాల్ జిల్లా జట్లు ఎంపిక

పురుషుల జట్టు

ప్రజాశక్తి మంగళగిరి

నెల్లూరు జిల్లా కావలిలో సెప్టెంబర్ 8,9,10 తేదీలలో షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు పురుషుల, మహిళల జిల్లా జట్టును ఎంపిక చేసినట్లుగా షూటింగ్ బాల్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.కిషోర్ బాబు, కార్యదర్శి కె.నరేష్, పిటి రవి తెలిపారు. స్థానిక విటిజెఎం అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం షూటింగ్ బాల్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 120 మంది పాల్గొనగా ఇందులో పురుషుల జట్టుకు 12 మందిని, మహిళా జట్టుకు 12 మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు. పురుషుల జట్టులో కె.తేజ, ఎస్కే సమీర్, ఎం.గోపాల్, బి.నాగేశ్వరావు, కె.భాను, ఎం.శివ సాయి, బి జగదీష్, ఎం.వెంకట సాయి,¯కె.దుర్గారావు, పి సతీష్, టి.తేజ, జె.నారాయణ ఉన్నారు. మహిళా జట్టులో వి .తనుశ్రీ, బి.గుణప్రియ, చంద్రిక, దివ్య, పి.శారద, సిహెచ్ కృష్ణకుమారి, పి.నీలిమ దేవి, ఈ.బ్లేస్, కె.శ్రావణి, టి.త్రివేణి, ఈ.వెంకటలక్ష్మి, బి.జ్యోతి ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన జట్లను కళాశాల కరస్పాండెంట్ వి.తాతారావు, ప్రిన్సిపల్ జి .నాగేశ్వరావు, పిడిలు కె.పౌల్ రాజ్, బి.ప్రవీణ్ లు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలని కోరారు.

మహిళల జట్టు

రాష్ట్రాభివృద్ధికి అమరావతి దోహదం

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరులో కొవ్వొత్తులు వెలిగించిన మహిళా రైతులు

రాజధాని నిర్మాణం దోహద పడుతుందన్న వాస్తవాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించాలని రాజధాని రైతులు, మహిళలు కోరారు.కోర్టు తీర్పులు, ప్రజల ఆకాంక్షలను గుర్తెరిగి తక్షణమే అమరావతే రాజధానని ప్రభుత్వం ప్రకటించి తప్పును సరిదిద్దుకోవాలన్నారు.బిల్డ్ అమరావతి - సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు,మహిళలు,రైతు కూలీలు చేస్తున్న దీక్షలు సోమవారంతో 1350 వ రోజుకు చేరాయి. తుళ్లూరు, అనంతవరం, నెక్కల్లు,వెంకటపాలెం,మందడం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి.అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి 'జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు.

పూడ్చిన బావిని పునరుద్ధరించాలని వినతి

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ఇందిరానగర్‌లో ఉన్న బావిని కొంతమంది కబ్జాదారులతో కలిసి మున్సిపల్ అధికారులు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న బావిని పూడ్చడం జరిగింది. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరావు కార్పొరేషన్ లోని అసిస్టెంట్ కమిషనర్ బి లక్ష్మీపతిరావుకు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఇటీవల మున్సిపల్ ట్యాపుల ద్వారా నీళ్లు రానప్పుడు బావిలో నీళ్లు చుట్టుపక్కల ప్రజలు ఉపయోగించుకుంటారని వివరించారు. అలాంటి బావిని పూడ్చడం ఏంటని ప్రశ్నించారు. పూడ్చిన బావిని పునరుద్ధరించకపోతే ప్రజలతో కలిసి ఆందోళన చేస్తానని తెలిపారు.

హెల్ప్ ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల కేంద్రమైన మేడికొండూరు వెలవర్తిపాడు రోడ్డులోని లూథరన్ చర్చి నందు సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరము సత్తెనపల్లి హెల్ప్ ఫౌండేషన్, నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, చెరుకుపల్లి కి చెందిన కామాక్షి ఐ కేర్ లు సంయుక్త ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సంఘ కాపరి రెవరెండ్ దిలీప్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు ఉచితముగా అందించే సేవలు మరువలేనివని అన్నారు. కంటి వైద్యులు వైద్యులు వాసుదేవరావు మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా కంటి సమస్యలు అందర్నీ ఇబ్బంది పెడుతున్నాయని, డాక్టర్ సూచనలు పాటించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే కంటి సంరక్షణ బాగుం టుందని అన్నారు. అధిక సమయం టివి దగ్గర గడపడం వలన, కంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. ఈ శిబిరంలో సుమారుగా 180 మందికి కంటి పరీక్షలు చేశారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమైన 18 మందిని గుర్తించారు. కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, ఫౌండేషన్ సభ్యులు అంజలి, శ్రీలత, వనిత, శ్యామ్ నాగబాబు రాజేంద్రప్రసాద్ అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జెడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టినా పుట్టినరోజు వేడుకలు

క్రిస్టినాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి-గుంటూరు

జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో కార్యాలయ సిబ్బంది, అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వ యకర్త కత్తెర సురేష్, నగర మేయర్ కావటి శివనాగమనోహర్ నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, నంబూరు శంకరరావు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, ఎమ్మెల్సీ ఏసురత్నం, గ్రంధాలయచైర్మన్ మందపాటి శేషగిరిరావు, విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ ముంతాజ్ పఠాన్, జెడ్పీ వైస్ చైర్మన్లు సొంటిరెడ్డి నర్సిరెడ్డి, బత్తుల అనురాధ, జెడ్పీ సిఇఒ మోహనరావు, జిల్లా, మండలాధికారులు పెద్ద సంఖ్యలో వచ్చి హెనీ క్రిస్టినాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో చైర్‌పర్సన్ దంపతులు దంపతులు కలిసి కేక్ కట్ చేశారు. తొలుత ఉదయం నిర్మల్ హృదయ్ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో 150 కేజీల భారీ కేక్‌ను క్రిస్టినా కట్ చేశారు. పొన్నూరు జెడ్పీటిసి కర్లపూడి రమేష్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంచిపెట్టారు.

మేధోసంపత్తి హక్కులపై ఆర్‌విఆర్‌లో సెమినార్

ముఖ్య అతిథిని సన్మానిస్తున్న కాలేజి యాజమాన్యం

ప్రజాశక్తి-గుంటూరు

తమ నూతన ఆవిష్కరణలకు పేటెంట్లు పొందే దిశగా విద్యార్థులు వినూత్న ఆలోచనలు చేయాలని అందుకు అనుగుణంగా అధ్యాపకులు తగిన శిక్షణ అందించాలని ఆంధ్ర యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ రీసెర్చ్ ఆఫీసర్ డాక్టర్ అనంద్యిరాయ్‌చౌదరి అన్నారు. సోమవారం కళాశాలలోని ఐఐసి విభాగంలోని ఐపిఆర్ సెల్ ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులు అనే అంశంపై అధ్యాపకులు, విద్యార్థులకు సెమినార్లు నిర్వహించారు. మేధోసంపత్తి హక్కులలోని వివిధ అంతర్గత విభాగాలైన పేటెంట్ కాపీరైట్స్ డిజైన్ జాగ్రఫికల్ ఇండికేషన్ ట్రేడ్ మార్క్, ట్రేడ్ సీక్రెట్ అంశాల గురించి ఆమె వివరించారు. విద్యార్థులు ఎంచుకునే నూతన వస్తువుల పరికరాల తయారీ రూపకల్పనలో ఎదుటి వారికి ఆకర్షించే తత్వం, ఇది వరకూ ఎప్పుడూ లేనిదై సమాజానికి ఉపయోగపడేదై ఉండాలని, అందుకు విద్యార్థులు నిరంతరం పరిశోధనలు చేయాలన్నారు. దేశంలో తయారైన వస్తువులకు పేటెంట్స్ పొందుతూ విదేశాలకు సైతం ఎగుమతి చేసే స్థాయికి నేడు భారత దేశం చేరటం గర్వకారణమని కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలేజి సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కిట్స్‌లో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ఈనెల 28వ తేదీన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాన్స్‌ఫార్మింగ్ సెల్ఫ్ అండ్ రిలేషన్‌షిప్స్‌పై మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఐ.నరసింహస్వామి హాజరై ప్రసంగించారు. విద్యార్థులు తమ జీవితంలో జరిగే సంఘటనల నుండి వారిని వారు మార్చుకొని, ఏవిధంగా ఉన్నత శిఖరాలకు చేరాలనే అంశాలను వివరించారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా అభివృద్ధి చెందటానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కళాశాల కార్యదర్శి కోయి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరైతే మానసికంగా దృఢంగా ఉంటారో వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, విభాగాధిపతి డాక్టర్ జి.మురళీ అధ్యాపకులు పాల్గొన్నారు.

మూట్‌కోర్టు పోటీల్లో జెసి లా కళాశాల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు : కేరళ కోజీకోడ్‌లోని ప్రభుత్వ న్యాయకళాశాలలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి మూట్‌కోర్టు పోటీల్లో స్థానిక జెసి న్యాయ కళాశాల విద్యార్థి పూజా జైన్ ఉత్తమ వ్యక్తిగత విభాగంలో ఉత్తమ న్యాయవాద బహుమతి పొందినట్లు కళాశాల కార్యదర్శి వేమన కుప్పస్వామి తెలిపారు. బహుమతి పొందిన విద్యార్థితో పాటు, సెమీఫైనల్స్‌కు చేరిన జట్టు సభ్యులను సోమవారం కళాశాలలో అభినందించారు. ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ చట్టం- 2019 అనే అంశంపై పి.కీర్తన, పూజాజైన్, సాయి సుగుణ సెమీఫైనల్స్‌కు వెళ్లారని కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టినేని సుధాకరబాబు తెలిపారు.

విద్యార్థినులను అభినందిస్తున్న కుప్పస్వామి, సుధాకర్‌బాబు

ఆధార్ అక్రమాలపై విచారణ

స్పందనలో అందిన ఫిర్యాదుపై విచారణకు జెసి ఆదేశం



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

సంక్షేమ పథకాల కోసం ఆధార్‌లో వయస్సు మార్చి అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో వట్టిచెరుకూరు మండలం, కోవెల మూడిలో చేయూత కోసం ఆధార్‌లో వయస్సు తగ్గించి, పెన్షన్ కోసం వయస్సు పెంచి, ఆయా దరఖాస్తులను ఆమోదించాలని రాజకీయ నాయకుల నుండి ఒత్తిళ్లు వస్తున్నట్లు సచివాలయ సిబ్బంది ఫిర్యాదు చేశారు. చేబ్రోలులో ఒక నెట్ సెంటర్ నిర్వాహకుడిపై గతంలో ఆధార్‌లో వయస్సు మార్చిన కేసు ఉంది. ఇప్పుడు అదే వ్యక్తి తిరిగి ఆధార్‌లో వయస్సు మార్చుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో సదరు నెట్ సెంటర్ నిర్వాహకుడిపైనా, అలాగే కోవెలమూడిలో సంక్షేమ పథకాలు పొందిన వారి వివరాలు సేకరించి, అక్రమాలు ఏమైనా జరిగాయా అనే విచారణ చేయాలని సంబంధిత అధికారుల్ని ఆమె ఆదేశించారు. సోమవారం జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, జిల్లా అధికారులు ప్రజల నుండి 180 అర్జీలు స్వీకరించారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

గత అనేక సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు లేక ఇబ్బంది పడుతున్న తమకు స్థలాలు కేటాయించాలని కోరుతూ మేడికొండూరు మండలం, పొట్లపాడుకు చెందిన గిరిజన మహిళలు స్పందనలో అర్జీ అందచేశారు. అనేక సంవత్సరాలుగా గ్రామంలోనే నివశిస్తున్నామని, సొంతగూడు లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. తమ పిల్లలకు పెళ్లిళు అయ్యి, వారికి కూడా పిల్లలున్నారని, కానీ సొంతిళ్లు మాత్రం లేవన్నారు. కావున తమకు ఇళ్లు కేటాయించాలన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో పి.వెంకాయమ్మ, ఎన్.లక్ష్మీ తిరుపతమ్మ, పి.దుర్గాదేవి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలను ముందుకు జరిపించాలి

తన స్థలంలోకి వచ్చిన అధిక ఓల్టేజి విద్యుత్ తీగలను ముందుకు జరపాలని కోరుతూ చల్లావారిపాలెంకు చెందిన టి.పాపిరెడ్డి స్పందనలో అర్జీ అందచేశారు. అంకిరెడ్డి పాలెంలో 146 చదరపు గజాల స్థలం ఉందని, సదరు స్థలంలోకి సుమారు రెండు అడుగుల మేర అధిక ఓల్టేజి విద్యుత్ తీగలో వచ్చాయన్నారు. కొత్త ఇల్లు నిర్మంచుకోవటానికి తీగలు అడ్డు వస్తున్నాయన్నారు. దీనిపై సంబంధిత ఏఈ కార్యాలయం దృష్టికి తన సమస్యను తీసుకెళ్లినా స్పందించట్లేదన్నారు. దీంతో ఇంటి నిర్మాణం కోసం తెప్పించిన సిమెంట్, ఇనుము ఇతర మెటీరియల్ పాడైపోతుందని తెలిపారు. కావున విద్యుత్ తీగలు ముందుకు జరిపించాలని కోరారు.

జిఎంసి స్పందనకు 35 ఫిర్యాదులు

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్నకు చెబుదాం, స్పందనకు అందే ఫిర్యాదు లు రీఓపెన్ అయితే విభాగాధిపతులే స్వయ ంగా పరిశీలించి పరిష్కరిం చాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు. కమిషనర్ తొలుత జగనన్నకు చెబుదాం, స్పందన పోర్టల్, ఈఆర్‌పి, వాట్సప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదులపై అధికారులతో సమీక్షించి, పలు సూచనలు చేశారు. అందిన పిర్యాదుల్లో పట్టణ ప్రణాళిక విభాగం 6, ఇంజినీరింగ్ విభాగం 20, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ విభాగం సంబంధించి 3 ఫిర్యాదులు, మొత్తం 35 ఫిర్యాదులున్నాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, డి.రవీంద్ర ఎస్.ఈ. భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఒ డాక్టర్ భాను ప్రకాష్, బయాలజిస్ట్ మధుసూదన్, మేనేజర్ శివన్నారాయణ తదితరులున్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక పరీక్షలకు దూరం

గ్రీవెన్స్‌లో ఫార్మసీ విద్యార్థినులు ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నో కష్టాలతో ఫార్మసీ కోర్సు పూర్తి చేసి, చివరిలో పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులకు ప్రభుత్వం నుండి ఫీజు రియంబర్స్‌మెంట్ రాలేదనే సాకుతో పరీక్షలకు అనుమతించని ఘటన గుంటూరులో చోటు చేసుకుంది. స్థానిక అమరావతి రోడ్డులోని ఓ ప్రైవేటు ఫార్మసీ కాలేజి విద్యార్థినులను చివరి సంవత్సరం పరీక్షలకు అనుమతించకపోవటంతో వారు సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం నుండి ఫార్మా-డి విద్యార్థినులకు ప్రభుత్వం ప్రతి ఏటా రూ.68వేల ఫీజు ఇవ్వాల్సి ఉంది. కానీ ఏ సంవత్సరం పూర్తి పీజు చెల్లించలేదు. ఒకసారి రూ.50వేలు, తర్వాత రూ.17వేలు, మూడో విడతలో రూ.10వేలు ఇచ్చారు. మొత్తంగా ఒక్కొక్క విద్యార్థిని ఆరేళ్ల కోర్సు కాలంలో రూ.2.73 లక్షలు బకాయి పడ్డారు. దీంతో పీజు చెల్లించని 7గురు విద్యార్థినులను సోమవారం పరీక్షలకు అనుమతించలేదు. దీంతో వారు తమను పరీక్షకు అనుమతించాలని కోరుతూ స్పందనలో ఫిర్యాదు చేయగా, జెసి రాజకుమారి సంబంధిత వెల్ఫేర్ అధికారులను విచారణకు ఆదేశించారు. ఫీజుతో సంబంధం లేకుండా విద్యార్థులను పరీక్షలకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జెసికి ఫిర్యాదు చేస్తున్న విద్యార్థినులు

ఎమ్మెల్యే రోశయ్యపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఎస్పీ గ్రీవెన్స్‌లో మన్నవ గ్రామస్తులు ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

దళితులను అసభ్య పదజాలంతో దూషిస్తూ, అవమానిస్తూ, మీ అంతు చూస్తానని బెదిరించిన పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్యపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు క్రింద కేసు నమోదు చేయాలని పొన్నూరు మండలం, మన్నవ గ్రామస్తులు సోమవారం ఎస్పీ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈనెల26న మన్నవ గ్రామంలో సచివాలయ మీటింగ్‌లో పోలీసులను కాపలా పెట్టుకుని గ్రామ వాలంటీలర్లను, వైసిపి దళిత కార్యకర్తలను, అసభ్యకరంగా, అవమానకరంగా రోశయ్య దుర్భాషలాడారని, రోశయ్య ప్రసంగాన్ని అక్కడున్న వైసిపి దళిత కార్యకర్తలు వీడియో తీయడానికి ప్రయత్నించగా వారి ఫోన్లు బయటకు తీస్తే చంపేస్తానని బెదిరించాడని ఎస్పీ ముందు గ్రామస్తులు వాపోయారు. పొన్నూరు పట్టణ వైసిపి దళిత నాయకుడు జంగా రాజేష్ మీదకు కూడా రోశయ్య, అతని అనుచరుల్ని పంపించి రౌడీయిజం చేయించాడని, గతంలో కంచర్ల మహేష్‌పాల్ అనే వైసీపీ కార్యకర్తపై కూడా దాడి చేయించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అట్రాసిటీ యాక్టు క్రింద కేసు నమోదు చేసి, ఎమ్మెల్యేని పదవి నుండి బర్తరఫ్ చెయ్యాలని ఎస్పీ అఫిస్ ఎదుట నినాదాలు చేశారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-గుంటూరు సిటీ : స్థానిక సంగడిగుంట మెయిన్‌రోడ్డులోని కరెంట్ ఆఫీసు సమీపంలో కారులో వెళుతున్న పాస్టర్ నెహెమ్యాతో పాటు వారి కుటుంబ సభ్యులపై దాడి చేసిన కిషోర్, శ్రీరాం, యశ్వంత్, ఉదయ్ రెడ్డి తోపాటు కిరణాంజలిపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఎస్పీ గ్రీవెన్స్‌లో పాస్టర్ నెహెమ్యా అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 8న తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణిస్తుండగా, సదరు నిందితులు కారును ఆపి డ్రైవింగ్ సీట్లో ఉన్న తన పెద్ద కుమారుడి చొక్కా పట్టుకుని, కిందకు లాగి దుర్భాషలాడారన్నారు. ఈ సమయంలో తమపై దాడి చేసిన వారు మత్తులో ఉన్నారని, గంజాయి సేవించి దాడి చేశారని పాస్టర్ ఆరోపించారు. దాడి చేసిన వారిలో కాకాని పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్యాంసన్ బంధువులు ఉండడంతో కేసును నీరు గారుస్తూ, మాపైనే ఎదురు కేసు పెట్టించి ఇంటి పరిసరాల్లో రెక్కి చేసి, మమ్మల్ని చంపడానికి ప్రయత్నిస్తున్నారని ఎస్పీ ఎదుట వాపోయారు. వాస్తవాలు విచారించి దాడికి పాల్పడిన వారిని, అలాగే నేరస్థులకు అండగా ఉండి కేసును ప్రక్కదారి పట్టిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.